Literacy for a Billion

Movie: Moodu Mulla Bandham
Year: 1980

Song: Radhakrushnayya
Lyricist: C Narayana Reddy

రాధకృష్ణయ్యా
ఇటురార కృష్ణయ్యా
నీ అల్లరి పనులకు
అర్ధాలేమో అడగాలనివుంది
బదులడగాలనివుంది
బదులడగాలనివుంది

ఏమే రాధమ్మా
అటురానే రానమ్మా
తీరావస్తే ననుబంధిస్తే
ఏమయి పోతానో
నేనేమయి పోతానో
నేనేమయి పోతానో

రాధకృష్ణయ్యా
ఇటురార కృష్ణయ్యా

కస్తూరితిలకం దిద్దుతుంటే
కన్నుగీటావెందుకు

కోవెలకు నేనెళ్తుంటే
నా కొంగు లాగావెందుకు

కస్తూరితిలకం దిద్దుతుంటే
కన్నుగీటావెందుకు

కోవెలకు నేనెళ్తుంటే
నా కొంగు లాగావెందుకు

కంట్లోనలుసు పడిందనుకుని
కన్నుగీటాను
కంట్లోనలుసు పడిందనుకుని

కన్నుగీటాను కృష్ణుని మరిచిన
పూజలెందుకని కొంగులాగాను
భామా కొంగులాగాను

రాధకృష్ణయ్యా
ఇటురార కృష్ణయ్యా

తీరావస్తే ననుబంధిస్తే
ఏమయి పోతానో
నేనేమయి పోతానో
నేనేమయి పోతానో

పిల్ల తెమ్మెరలారా
మల్లెపొదలార
క్షణమైన నావోడు
చెంతనిలవని నాడు

వెన్నెల వేగిపోతుంది
వేణువు మూగబోతుంది

వెన్నెల వేగిపోతుంది
వేణువు మూగబోతుంది

యమునా ఆగిపోతుంది
బృందావనమంతా
చినబోయి చూస్తుంది

బృందావనమంతా
చినబోయి చూస్తుంది

ఇంతపసితనమందే
ఎందరో గోపికల

యెదలు దోచిన
నందబాల ఇంతింత పెరిగి
మరి అంతంత ఎదిగి
నను మరుతువా
మువ్వగోపాల

నను మరుతువా
మువ్వగోపాల

రాధిక రాధిక రాధికయే

మాధవుడు మాధవుడే రాధిక
రాధికయే
మాధవుడు మాధవుడే రాధిక
ఎన్నితరాలైన ఎన్ని యుగాలైనా

మనకు ఎడబాటేలేదిక
రాధిక రాధిక
కృష్ణా కృష్ణా
రాధిక రాధిక
కృష్ణా కృష్ణా

Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.

PlanetRead is a tax-exempt, not-for-profit: 501(c) (3) in the United States and 80(G) in India.